నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

సనత్‌నగర్: లోధా, జనప్రియా, సంజీవయ్య పార్కు, గ్రీన్‌ల్యాండ్స్, ఈఎస్ఐ సబ్‌స్టేషన్ల పరిధిలోని విద్యుత్ ఫీడర్ లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరా ఉండదని గ్రీన్‌ల్యాండ్స్ సీబీడీ ఏడీఈ చరణ్‌సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు డీఎస్ఎంకాలనీ, అశోక్‌కాలనీ, సనత్‌నగర్ మెయిన్ రోడ్డు, సుభాష్‌నగర్, ఎస్ఆర్‌టీ పార్క్, టీవీఎస్ షోరూం లేన్, మెథడిస్ట్ చర్చి లేన్, డీమార్ట్ ఎదురు ప్రాంతం, బేగంపేట ఎన్‌టీటీనగర్, వికార్‌నగర్, ప్రకాష్‌నగర్, మధ్యాహ్నం 12 నుంచి 12.30 గంటల వరకు బాపునగర్, జస్టిస్ రమణ నివాస లేన్, అప్పర్ వాటర్ ట్యాంక్, ఆంధ్రాబ్యాంక్ లేన్, మధ్యాహ్నం 12.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు బేగంపేట కామత్‌లింగాపూర్, ప్రకాష్‌నగర్ ఎక్స్‌టెన్షన్, ప్రకాష్‌నగర్ వాటర్ ట్యాంక్, మధ్యాహ్నం 3 నుంచి 3.30 గంటల వరకు జీఎంఆర్, ఫ్లైఓవర్ బేకరీ, స్టేటస్ ప్లాజా, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పీఆర్‌నగర్, ఓల్డ్ అండ్ న్యూ శాస్త్రినగర్, అవంతినగర్ ఈస్ట్ ప్రాంతాల్లో విద్యుత్ కోత ఉంటుందని పేర్కొన్నారు.

కూరగాయల ధరలు

సనత్‌నగర్: ఎర్రగడ్డ రైతుబజార్‌లో (కిలో రూపాయల్లో..)టమాటా.15, నల్లవంకాయ 18, పొడుగు వంకాయ 18, బెండకాయ 35, పచ్చిమిర్చి 35, బజ్జీమిర్చి 28, క్యాప్సికమ్ 40, పచ్చకాకర 35, పందిరి బీర 35, క్యాబేజీ 8, క్యారెట్ 17, దొండ 23, గుండుబీన్స్ 65, గింజ చిక్కుడు 55, గోకరకాయ 40, కీర 13, దోసకాయ 18, బీట్‌రూట్ 17, ఉల్లిగడ్డ 16, ఆలుగడ్డ 25, చామగడ్డ 35, మొరంగడ్డ 18, కందగడ్డ 60, సొరకాయ 9, పొట్లకాయ 18, అరటికాయ 9, మునగకాయ 3-4, ముల్లంగి 4-5. ఈ ధరలు శనివారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ఫీజు పెంపు ప్రతిపాదనపై ఏబీవీపీ ఆగ్రహం

ఉస్మానియా యూనివర్సిటీ: ఇంజినీరింగ్ కోర్సుల ఫీజు పెంపు ప్రతిపాదనల పై ఏబీవీపీ మండిపడింది. ప్రైవేటు కాలేజీల్లో ఫీజు పెంపు నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర నాయకులు అలవేలి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంజినీరింగ్ కాలేజీల్లో మౌలిక వసుతులు, టీచింగ్ ఫ్యాకల్టీ, ల్యాబులు, వర్క్‌షాప్‌లు, కంప్యూటర్ ల్యాబులు, గ్రంథాలయాలు, క్రీడా మైదానాలు ఇతర వసుతులు సరిగ లేకున్న ఫీజులు మాత్రం ఇష్టారాజ్యంగా పెంచుతున్నారని ఆయన ధ్వజమెత్తారు.

పెట్టుబడి పేరిట మోసం..

సనత్‌నగర్: చిన్నమొత్తంలో పెట్టుబడి పెడితే పెద్ద మొత్తంలో నగదు వస్తుందని నమ్మించి ఓ వ్యక్తి నుంచి రూ.70,000లను కాజేసిన సంఘటన సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన మేరకు.. సనత్‌నగర్‌కు చెందిన చంద్రశేఖర్ ఆనందాస్ గత నెల 27వ తేదీన సాయంత్రం తన ఫోన్‌కు తెలియని నెంబర్ నుంచి వాట్సప్ మెసేజ్ వచ్చింది. దీనిని ఓపెన్ చేసి చూడగా చిన్నమొత్తంలో పెట్టుబడి పెడితే నెలనెలా కమీషన్ పెరుగుతూ వస్తుందన్నది ఆ మెసేజ్ సారాంశం. దీంతో నమ్మిన చందశేఖర్ తనకు వచ్చిన వాట్సప్ సమాచారంలోని ఫోన్ నెంబర్ల ఆధారంగా వారిని సంప్రదించి వారి ఖాతాలోకి రూ.70,000లను పంపించాడు. కొంతకాలం తర్వాత కమీషన్ తనకు రాకపోవడంతో తిరిగి ఆ ఫోన్ నెంబర్లను సంప్రదించగా స్విచ్ఛాఫ్ అని వస్తుంది. దీంతో తాను మోసపోయానని గ్రహించి 1930 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశాడు. ఆ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

టీ తాగొచ్చేసరికి బైక్ మాయం..

సనత్‌నగర్: టీ తాగొచ్చేసరికి బైక్ మాయం చేసిన ఘటన సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన మేరకు.. యూసుఫ్‌గూడ కార్మికనగర్‌కు చెందిన శ్రీహరి మార్కెటింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఈ నెల 13న సాయంత్రం తన గ్లామర్ బైక్‌ను భరత్‌నగర్ టీ హౌస్‌లో ముందు పార్కు చేసి టీ తాగేందుకు వెళ్లాడు. టీ తాగి వచ్చేసరికి తన బైక్ కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికాడు. ఫలితం లేకపోవడంతో సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పార్ట్‌టైమ్ జాబ్ పేరిట మోసం

సనత్‌నగర్: పార్ట్‌టైమ్ జాబ్ పేరిట ఓ యువకుడి నుంచి రూ.27,988లను తీసుకుని బురిడీ కొట్టించిన సంఘటన సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన మేరకు..సనత్‌నగర్‌కు చెందిన శంకర్ ఫోన్ వాట్సప్‌కు పార్ట్‌టైమ్ ఉద్యోగావకాశం కల్పిస్తామంటూ లింక్ వచ్చింది. దీంతో లింక్‌ను ఓపెన్ చేయగా టాస్క్ పేరిట ప్రశ్నలను అడిగారు. వాటిలో కొన్నింటికి సమాధానాలు ఇచ్చాడు. ఆ తర్వాత జాబ్‌లో ఎక్కువ మొత్తం సంపాదించాలంటే కొంత నగదు చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు.

దీంతో శంకర్ వారు సూచించిన అకౌంట్ నెంబర్‌కు రూ.27,988ల నగదును బదిలీ చేశాడు. ఆ తర్వాత నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో మోసపోయానని గ్రహించి సనత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




సెయింట్ మేరీస్ చర్చిలో నాటిక ప్రదర్శిస్తున్న దృశ్యం



హాజరైన క్రైస్తవులు

భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే

సనత్‌నగర్: గుడ్‌ఫ్రై డేను క్రిస్టియన్లు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. సనత్‌నగర్ నియోజకవర్గంలోని చర్చిల్లో శుభ శుక్రవారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రేమ, కరుణ, త్యాగానికి ప్రతిరూపమైన దైవ తనయుడు క్రీస్తు భాగవానుడు పాపుల రక్షణార్థమై శిలువ భారాన్ని మోసారని మత పెద్దలు ప్రబోధించారు. ఏ దోషమెరుగని సాధుగొర్రెపిల్ల లాగా క్రీస్తువు శిలువపై రక్తం చిందించి ముక్తి మార్గం చూపించారని అన్నారు. కల్వారి కొండపై కార్చిన అమూల్యమైన రక్తం ప్రతి పాపిని శుద్ధపరిచి పావనపరుస్తోందని చెప్పారు. శిలువపై క్రీస్తు అందించిన చివరి ఏడు మాటలను భక్తులకు వివరించారు. కాగా పలు చర్చిల్లో నాటకం రూపంలో 'శిలువ యాత్ర'ను కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించి భక్తులను తరింపజేశారు.

క్రిస్టియన్ యూత్ ఆధ్వర్యంలో క్రాస్ ర్యాలీ..

సనత్‌నగర్ క్రిస్టియన్ యూత్ ఆధ్వర్యంలో గుడ్‌ఫ్రైడే సందర్భంగా క్రాస్ ర్యాలీని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సనత్‌నగర్ పరిధిలోని అన్ని చర్చిల సభ్యులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎంటీ ఎమ్మాన్యుయేల్ చర్చి నుంచి ప్రారంభమైన ర్యాలీ పలు ప్రాంతాల గుండా కొనసాగింది. ఈ



సనత్‌నగర్ క్రిస్టియన్ యూత్ ఆధ్వర్యంలో క్రాస్ ర్యాలీ..

ర్యాలీలో ముఖ్యఅతిథిగా డాక్టర్ కేపీ పాల్ హాజరై ప్రసంగించారు. యేసుక్రీస్తు ప్రేమ, శాంతి, మానవతా విలువలను పాటిస్తూ మన జీవితాన్ని మార్గ నిర్దేశించుకోవాలన్నారు. కార్యక్రమంలో గెర్షోన్‌ప్రకాష్, శ్రీనివాస్, కేజే క్లెమెంట్, జవహర్ కెనెడీ, రాజ్‌గోపాల్, కేసీ నిస్సీ జాష్వా, సనీల్, బెంజమేన్ డబ్బేటా, జీబీ జాన్సన్, డేవిడ్‌రాజ్ పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో సిలువ ఊరేగింపు.

అమీర్‌పేట: గుడ్ ఫ్రైడే సందర్భంగా సనత్‌నగర్‌లో సిలువ ఊరేగింపు భక్తి శ్రద్ధలతో సాగింది. క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ఇమ్మాన్యుయేల్ చర్చి నుండి ప్రారంభించారు. యువతీ,యువకులు యేసు క్రీస్తును సిలువ వేసిన విధానాన్ని నాటక రూపంలో ప్రదర్శించారు.



లాలాపేటలో శిలువ సువార్త యాత్రను నిర్వహిస్తున్న క్రైస్తవులు



మెట్టుగూడలో చిన్నారులు, యువకులు ప్రదర్శించిన నృత్యరూపక దృశ్యం



కేజేఆర్ గార్డేన్‌లో సందేశమిస్తున్న పీజే స్టీఫెన్‌పాల్



శిలువ ధరించి ర్యాలీ లో పాల్గొన్న దృశ్యం



భక్తులను ఉద్దేశించి మాట్లాడుతున్న చర్చి ప్రతినిధులు

అద్దంకి దయాకర్‌పై చర్యలు తీసుకోవాలి



గాంధీనగర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బీజేపీ నాయకులు

బన్సీలాల్‌పేట్: కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం బీజేపీ నాయకులు గాంధీనగర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మోదీ, అమిత్‌షాలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన దయాకర్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు టి. రాజశేఖరరెడ్డి, మహేష్ రామంచ, కేఎం క్రిష్ణ, వై. సురేష్‌కుమార్ తదితరులు కలిసి ఫిర్యాదు చేశారు. దయాకర్‌తో పాటు మాజీ ఎం.పి అంజన్‌కుమార్ యాదవ్ కూడా కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు, వాడిన బాష సరైంది కాదన్నారు. అద్దంకి దయాకర్, అంజన్‌కుమార్ యాదవ్‌లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన



నిరసన తెలుపుతున్న ముస్లింలు

లాలాపేట: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా శుక్రవారం మాణికేశ్వర్ నగర్ సమీపంలోని హిమాయత్‌ఆలీ మజీద్ వద్ద ముస్లింలు శుక్రవారం ప్రార్థనల అనంతరం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ అన్సారి మాట్లాడుతూ.. ముస్లిం ఆస్తులను పరిరక్షించేలా తగిన న్యాయం చేయాలనీ కోరారు.

అభివృద్ధి పనుల పరిశీలన

బౌద్ధనగర్: డివిజన్‌లోని నాగయ్య హోటల్ సమీపంలో జరుగుతున్న తాగునీటి పైప్‌లైన్ పనులను శుక్రవారం స్థానిక కార్పొరేటర్ కంది శైలజ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఏ విధంగా ఇబ్బంది లేకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.



విద్యా విలువలను విస్మరిస్తున్న ప్రైవేటు సంస్థలు

జాజుల లింగం గౌడ్ డిమాండ్

ఉస్మానియా యూనివర్సిటీ: విద్యా విలువలను విస్మరించి కేవలం ధనార్జనే ధ్యేయంగా ప్రైవేటు విద్యా సంస్థల్లో విద్యార్థుల ప్రవేశాలకు కూరగాయాల విక్రయం మాదిరి ప్రచారం చేస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ ధ్వజమెత్తారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆకట్టుకునేలా రంగురంగుల బ్రోచర్లు, మార్కులు, ర్యాంకులంటు మాయ మాటలు, ఫీజుల రాయితీల పేరుతో బెరసారాలతో గల్లి గల్లి తిరుగుతు తల్లిదండ్రులను, విద్యార్థులను మోసం చేస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలను కట్టడి చేయాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం



విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

రాంగోపాల్‌పేట్: ఇటీవల జాతీయ స్థాయిలో నిర్వహించిన ఒలంపియాడ్ (ఐఎస్‌టీఎస్‌వో) పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎంజీరోడ్డులోని శ్రీ చైతన్య విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. గురువారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెహిదిపట్నం జోన్ ఏజీఎం కృష్ణ, కోఆర్డినేటర్ జైపాల్‌రెడ్డి, సీతారంరెడ్డిలు అభినందించి బహుమతులు అందించారు. ప్రిన్సిపాల్ స్రవంతి, వైస్ ప్రిన్సిపాల్ బబిత, అకాడమిక్ డీన్ సురేష్, ఒలంపియాడ్ ఇంచార్జ్ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ దీవెనలు మెండుగా ఉంటాయి



విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న తలసాని

రాంగోపాల్‌పేట్: కోరిన భక్తుల కోర్కెలు తీర్చే మైసమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై ఎప్పటికీ ఉంటాయని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఎదురుగా రైఫిల్‌గంజ్‌లో నూతనంగా నిర్మించిన మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితుల మంత్రోశ్చరణల మధ్య శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, ఆలయ కమిటీ సభ్యులు మాలకమ్మ, గౌరి నాయక్, శృతి నాయక్, బీఆర్ఎస్ నాయకులు ఆకుల హరికృష్ణ, వెంకటేష్, రాజు, నాగేందర్, జయరాజ్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థిని అదృశ్యం



మహేశ్వరి (ఫైల్)

అడ్డగుట్ట: పరీక్షకు వెళ్తున్నానని చెప్పి వెళ్లిన ఓ విద్యార్థిని అదృశ్యమైంది. లాలాగూడ ఎస్ఐ నాగరాణి తెలిపిన మేరకు.. అడ్డగుట్ట ప్రాంతానికి చెందిన మహేశ్వరి (19) మల్కాజ్‌గిరి లోని ఓ ప్రైవేట్ డిగ్రీ చదువుతోంది. ప్రతీరోజు మహేశ్వరిని తన సోదరుడు పవన్ న్యూ బ్రిడ్జ్ బస్టాండ్ వద్ద వదిలేసి వెళ్లేవాడు. రోజు మాదిరిగానే ఈ నెల 17న ఉదయం మహేశ్వరిని బస్టాండ్‌లో వదిలి వెళ్లాడు. సాయంత్రమైనా ఆమె ఇంటికి తిరిగిరాకపోవడంతో భయాందోళనకు గురైన కుటుంబసభ్యులు కాలేజీలో, తెలిసిన వారిని వాకబు చేశారు. అయినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో వారు శుక్రవారం స్థానిక లాలాగూడ పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధురాలి అదృశ్యం



బి. విజయలక్ష్మి (ఫైల్)

లాలాపేట: తార్నాకకు చెందిన ఓ వృద్ధురాలు అదృశ్యమైంది. ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు తెలిపిన మేరకు.. తార్నాక స్నేహపురి కాలనీ భాగ్యశ్రీ అపార్టుమెంట్‌లో నివాసం ఉంటున్న విజయలక్ష్మి(59) గురువారం సాయంత్రం ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లింది. ఇప్పటి వరకు ఇంటికి తిరిగి రాలేదు. దీంతో కుమార్తె మౌనిక ఓయూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కుమార్తె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాలికతో అసభ్య ప్రవర్తన

బాలుడిపై పోక్సో కేసు నమోదు..

సనత్‌నగర్: ఆడుకుంటున్న బాలికను లోపలికి తీసుకువెళ్లి అసభ్యంగా ప్రవర్తించిన సంఘటనలో పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటన వివరాలు ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు తెలిపిన మేరకు.. గురువారం సాయంత్రం అన్నానగర్ ప్రాంతానికి చెందిన బాలిక (9) ఇంటి ముందు ఆడుకుంటుండగా అదే ప్రాంతంలో నివసించే బీహార్ రాష్ట్రానికి చెందిన బాలుడు (16) చాక్లెట్ ఇస్తానంటూ లోనికి తీసుకువెళ్లాడు. చేతులు కట్టేసి బాలిక పట్ల అసభ్యకరంగా వ్యవహరించాడు. బాలిక కేకలు వేస్తూ పారిపోయి తల్లిదండ్రులకు విషయం చెప్పింది. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలుడిపై పోక్సో కేసు నమోదు చేశామన్నారు.

అఘోరి శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలి

లిబర్టీ: రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా మాట్లాడిన అఘోరి శ్రీనివాస్ అలియాస్ శివను కఠినంగా శిక్షించాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో అఘోరిపై కేసులు నమోదయ్యాయని ఆయన పేర్కొన్నారు.

త్వరలో లాలాపేట, అడ్డగుట్ట ప్రభుత్వ ఆస్పత్రుల నిర్మాణం

చిలకలగూడ: సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని లాలాపేట, అడ్డగుట్టల్లో 30 పడకలతో అత్యాధునిక ప్రభుత్వ ఆస్పత్రుల నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్ తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల నిర్మాణానికి అవసరమైన అన్నిరకాల అనుమతులు, నిధులు సమకూరాయని స్పష్టం చేశారు. ఈమేరకు సీతాఫల్‌మండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజేంద్రనాథ్ ఆధ్వర్యంలో శుక్రవారం అధికారుల బృందం ఎమ్మెల్యే పద్మారావుతో భేటీ అయి పలు అంశాలపై చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతు అడ్డగుట్టలోని ప్రస్తుత ఆస్పత్రి భవనం కూల్చివేసి దాని స్థానంలో నూతన నిర్మాణాలు చేపడతారని వివరించారు. లాలాపేట అర్బన్ కమ్యూనిటీ హెల్త్ కేర్ సెంటర్ ప్రాంగణంలో నూతన ఆస్పత్రి భవనాన్ని నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో అడ్డగుట్ట, లాలాపేట వైద్యాధికారులు పాల్గొన్నారు.



వైద్యాధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మారావు

బాల్కనీలో చిక్కుకున్న బాలిక.. కాపాడిన ఫైర్ సిబ్బంది



పాపను కాపాడిన ఫైర్ సిబ్బంది

బన్సీలాల్‌పేట్: ప్రమాదశాత్తు నాలుగో అంతస్తు బాల్కనీలో చిక్కుకున్న బాలికను ఫైర్ సిబ్బంది కాపాడారు. ఈ సంఘటన గాంధీనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. సికింద్రాబాద్ గాంధీ ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ముషీరాబాద్ మెయిన్ రోడ్డులోని విజేత సంజీవని అపార్టుమెంట్‌లోని నాలుగో అంతస్తులో ఓ రెండేళ్ల బాలిక ఆడుకుంటూ వెళ్లి బాల్కనీలో చిక్కుకుంది. మూసుకున్న తలుపు తెరవలేకపోవడం వలన బాలిక ఏడవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వెంటనే ముషీరాబాద్ ఫైర్ స్టేషన్‌కు కాల్ చేశారు. ఫైర్ ఆఫీసర్ బి. నరసింహ పర్యవేక్షణలో సిబ్బంది అపార్టుమెంట్‌కు చేరుకున్నారు. భవనంపైకి ఎక్కి ఎదురుగా ఉన్న ఫ్లాట్ లోపలికి దిగి అక్కడి నుంచి బాలకనీ ద్వారా పాపను సురక్షితంగా కాపాడారు.

బీఆర్ఎస్ సిల్వర్‌జూబ్లీ వేడుకలను విజయవంతం చేద్దాం

సనత్‌నగర్: బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాలను విజయవంతం చేద్దామని బేగంపేట కార్పొరేటర్ టి.మహేశ్వరిశ్రీహరి నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆవిర్భావ సంబరాల నిర్వహణపై బేగంపేట డివిజన్‌కు చెందిన నాయకులు, కార్యకర్తలతో కలిసి గురువారం సాయంత్రం ఆమె సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 27న కనీవినీ ఎరుగని రీతిలో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలను పార్టీ అధిష్ఠానం నిర్వహించబోతుందన్నారు. అందులో భాగంగా ఆ రోజు డివిజన్‌లో సంబరాలు నిర్వహించిన అనంతరం వరంగల్‌లోని ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజోత్సవ సభకు తరలివెళ్లనున్నట్లు చెప్పారు.



సమావేశంలో మాట్లాడుతున్న బేగంపేట కార్పొరేటర్ మహేశ్వరిశ్రీహరి

అంజన్ కుమార్ యాదవ్ దిష్టిబొమ్మ దహనం



అంజన్‌కుమార్‌యాదవ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

రాంగోపాల్‌పేట్: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ దిష్టి బొమ్మను బీజేపీ నాయకులు దగ్ధం చేశారు. శుక్రవారం రాంగోపాల్‌పేట్ డివిజన్‌కు చెందిన బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ప్యారడైజ్ చౌరస్తాలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆపార్టీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు భరత్‌గౌడ్, మోండా మార్కెట్ కార్పొరేటర్ కొంతం దీపికతో పాటు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా అంజన్‌కుమార్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ కొద్దిసేపు బైఠాయించారు. కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, నాయకులు శ్రీశైలంగౌడ్, సురేష్, నరేష్, నందు, ప్రశాంత్, సందీప్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

అంజన్‌కుమార్‌యాదవ్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

చిలకలగూడ: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కించపరుస్తు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్ యాదవ్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి డిమాండ్ చేశారు. సీతాఫల్‌మండి వీరశివాజీ చౌరస్తాలో శుక్రవారం నిరసన వ్యక్తం చేస్తు అంజన్‌కుమార్‌యాదవ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. నాయకులు నాగేశ్వరరెడ్డి, రాచమల్ల కృష్ణమూర్తి, హరి, వేణుయాదవ్, ఆకారం రమేష్, ప్రభుగుప్తా పాల్గొన్నారు.

పేద విద్యార్థుల కోసం వేసవి శిబిరం



సీసీ నగర్‌లో రెయిన్ బో వేసవి శిబిరం ప్రారంభం

బన్సీలాల్‌పేట్: బన్సీలాల్‌పేట్ డివిజన్ చాచానెహ్రూనగర్‌లోని డాక్టర్ అంబేడ్కర్ రెయిన్ బో కమ్యూనిటీ కేర్ లెర్నింగ్ సెంటర్‌లో ఉచిత వేసవి శిబిరాన్ని ప్రారంభించారు. బస్తీలు, మురికివాడల్లోని పేద పిల్లలకు ఈ శిబిరం ద్వారా అనేక విషయాల్లో శిక్షణ ఇస్తారు. ఈ శిబిరాన్ని రెయిన్ బో హోమ్స్ జాతీయ బాలల ప్రోగ్రామ్, ఫైనాన్స్ ప్రతినిధి నిరంజన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిరంజన్‌రెడ్డి పేద విద్యార్థుల కోసం ఎయిర్ కూలర్‌ను విరాళంగా అందజేశారు. రెయిన్ బో హోమ్స్ బాలల ప్రోగ్రామ్ డైరెక్టర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

అనాథ రోగులకు ప్లేట్ల వితరణ

గాంధీఆస్పత్రి: సికింద్రాబాద్ గాంధీఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అనాథ రోగులకు ఎర్రగడ్డకు చెందిన మానవసేవ సమితి ఛైర్మన్ బుచ్చిబాబు ప్లేట్లు, గ్లాసులను వితరణగా అందించారు. గాంధీ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ సీహెచ్ఎన్ రాజకుమారి, ఆర్ఎంఓ-1 శేషాద్రి ఆదేశాల మేరకు వితరణగా అందిన ప్లేట్లు, గ్లాసులను ఆయా వార్డుల నర్సింగ్ సిబ్బంది ద్వారా అనాథ రోగులకు సరఫరా చేసినట్లు గాంధీ చీఫ్ డైటీషియన్ రమేష్ సిద్దర్ల తెలిపారు.



ఆలయ అంతర్గత కమిటీ నియామకం



సనత్‌నగర్: బేగంపేట ప్రకాష్‌నగర్‌లోని భూలక్ష్మీ అమ్మవారి ఆలయంలో మహిళలే సభ్యులుగా అంతర్గత కమిటీని నియమించారు. ఆలయ ధర్మకర్త విశాల్ సూదం పర్యవేక్షణలో ఏర్పాటైన ఈ కమిటీని శనివారం ప్రకటించారు. ఆండాళ్, సుజాతారావు, లక్ష్మీప్రసాద్, నిర్మల, హరిణి, మల్లేశ్వరి, గాయత్రి, సరోజా, మాధవి, జలజ, సంధ్యా, మీనాకుమార్, మాలతి, మాధవి సంతోష్, అంజనారెడ్డి, లావణ్య, అరుణ, సునీత సురేష్‌లు నియమితులయ్యారు. ఆలయ కార్యకలాపాలను మరింత మెరుగ్గా నిర్వహించే క్రమంలో ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసి వారికి బాధ్యతలను అప్పగించనున్నారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

భూలక్ష్మీ అమ్మవారి నవమ వార్షికోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు విశేష పూజలు కొనసాగాయి. టీపీసీసీ కార్యదర్శి, సనత్‌నగర్ నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కోట నీలిమ ఉత్సవాలకు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.